తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
19 జనవరి 2026
పేజీలు : 8

# కామారెడ్డి అభివృద్ధికి నా తుదిశ్వాస వరకు పాటుపడతా : షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 18 (జనంసాక్షి)** ఎమ్మెల్యే ధ్యాస ప్రోటోకాల్‌పైనేనా ధ్యాస అభివృద్ధిపైన ఏమైనా ఉందా అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రశ్నించారు?కామారెడ్డి ప్రజల దాహార్తిని తీర్చడం కోసం గతంలోనే 120 కిలోమీటర్ల దూరం నుండి గోదావరి జలాలను తీసుకువచ్చాను.కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీర్యం చేసి మళ్లీ కామారెడ్డికి నీటి కష్టాలు తెచ్చింది.అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ విమర్శించారు.ఆదివారం కామారెడ్డి పట్టణంలోని 15వ వార్డులో రూ. 1.35 కోట్లతో సీసీ రోడ్లు, పార్కు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డికి 25 ఏళ్ల వరకు నీటి కష్టాలు రాకుండా నేను ఎంతో కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమృత్ పథకం కింద రూ. 200 కోట్లు మంజూరు చేయించామని, దీనివల్ల రాబోయే 25 ఏళ్ల వరకు కామారెడ్డి పట్టణానికి తాగునీటి ఇబ్బందులు ఉండవని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు.తాను ఎప్పుడూ పేరు కోసం పనిచేయలేదని, ప్రజల కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రోటోకాల్ రాజకీయాలపై విమర్శలు స్థానిక ఎమ్మెల్యే రమణారెడ్డిపై షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గడిచిన రెండేళ్లుగా ఎమ్మెల్యే సహకారం కోసం వేచి చూశాను. కానీ ఆయనకు అభివృద్ధి కంటే ప్రోటోకాల్‌పైనే ఎక్కువ ధ్యాస ఉంది. అభివృద్ధి జరుగుతున్న చోట 14 గ్రామాలపై విజిలెన్స్ విచారణకు ఫిర్యాదు చేయడం ఆయన వైఖరికి నిదర్శనం అని మండిపడ్డారు.అధికారులు శంకుస్థాపనల కోసం సమయం అడిగితే మహారాష్ట్ర, ఢిల్లీలో ఉన్నానని చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కొడంగల్‌తో సమానంగా నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, ఆయన నియోజకవర్గం కొడంగల్‌కు ఇచ్చే నిధుల్లో సగం అయినా కామారెడ్డికి ఇవ్వాలని కోరానని, దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి కొడంగల్‌తో సమానంగా నిధులు **మిగతా 2లో**

## ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు



**సుల్తానాబాద్,జనవరి 18(జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్ల ముగ్గుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దున్నపోతుల రాజయ్య ,మధు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయ రమణారావుకు గజ మాలతో ఘన స్వాగతం పలుకగా అమిరీ శెట్టి తిరుపతి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు ,మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు ,మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరిశ్రీనివాస్ ,ధన్ నాయక్ శ్రీనివాసరావు ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్ ,అమీర్ శెట్టి రాజలింగం ,అమీర్ శెట్టి తిరుపతి,తో పాటు బిరుదు కృష్ణ ,చింతల రాజు ,తోర్రి కొండ ప్రభాకర్ ,నన్ను వర ప్రదీప్ ,అభినవ్ గౌడ్ ,నోముల శ్రీనివాసరెడ్డి ,గరిగే శ్రీనివాస్ ,న్యాతరి దేవేందర్ ,అరేపల్లి కిరణ్ తో పాటు మూల సత్యం ,గాజుల అరుణ్ ,హాలో భార్య దున్నపోతుల మధు ,దున్నపోతుల లలిత అమిర్ శెట్టి ,రాకేష్ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థుల ఎంపిక

**సుల్తానాబాద్,జనవరి 18(జనంసాక్షి) :** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్)కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఈ నెల 10వ తేదీన ఎన్‌టీపీసీ జ్యోతి నగర్ జడ్‌పి హెచ్ఎస్ పాఠశాలలో పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఐపీఎస్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు.అండర్ 8 విభాగంలో రన్నింగ్,లాంగ్ జంప్ పోటీల్లో అద్వితమాన్వి, అండర్10 విభాగంలో లాంగ్ జంప్‌లో బొల్లి దేవాన్ష్, అండర్ 14 విభాగంలో రన్నింగ్ పోటీలో మాటేటి సంప్రీత్ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 18న ఆదిలాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు.విద్యార్థుల విజయం వెనుక ఉపాధ్యాయుల కృషి, క్రమశిక్షణ, కఠిన సాధన ముఖ్య కారణమని, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మరింత ప్రతిష్ఠ తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ,సతీష్,మమతల తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## పదవ వార్డులో ఎమ్మెల్యే విజయ రమణ రావును గజమాలతో సత్కరించిన అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్

**సుల్తానాబాద్,జనవరి 18(జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్ల ముగ్గుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అంతటిపుష్పలత అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ చేనేత సంఘం సొసైటీ కి కాంపౌండ్ వాల్ మంజూరు చేయాలని కోరారు.

## మత్తుకు యువత చిత్తు

**గంజాయి మత్తులో మునిగిన యువతి**

**సీక్రెట్ పీరుస్తున్న యువతి**

**కథలాపూర్, జనవరి 18(జనం సాక్షి):** మండలంతో పాటు పల్లెలో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా చలామణి అవ్వడంతో ప్రజలు ఆందోళన గురయితున్నారు. అంతేకాకుండా కోరుట్ల,కథలాపూర్, మేటుపెల్లి, ఇబ్రహీంపట్నం, అలా గ్రామంలో విచ్చలవిడిగా యువత గంజాయి డ్రగ్స్ మత్తులో మునిగిపోతున్నారు. ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు చలామణి... రాజ్యమేలుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో విచ్చలవిడిగా లభ్యమవుతు న్నాయి. దీంతో శివారు ప్రాంతాలు, కోరుట్ల మండలం తో పాటు గ్రామాల్లో కూడా యువత, విద్యార్థులు వాటిని తీసుకుంటూ మత్తుకు చిత్తవుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. గంజాయి తాగిన మత్తులో యువత యువతి ఏం చేస్తున్నారు. వారికి అర్థం కావడం లేదు. ఈ గంజాయి మత్తుకు ఎంతోమంది బానిస అవుతున్నారు తెలియడం లేదు. గంజాయి డ్రగ్స్ అరికట్టడం ఎలా ప్రజల్లో ఆందోళన నెల కొన్నది. విద్యార్థుల భవిష్యత్ కాపాడేది ఎలా. మత్తుకు యువత చిత్తు..యథేచ్ఛగా లభ్యమవుతున్న గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు యువత, విద్యార్థులే లక్ష్యంగా గంజాయి ముఠాల విక్రయం బానిసలుగా మారుతూ. యువత యువతి మత్తులో ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఇటీవల ఓ యువతి గంజాయి మత్తుకు బానిసై జన్మనిచ్చిన తండ్రిపైనే ప్రజలు ఆగ్రహంగా మాట్లాడడం జరుగుతుంది.

## ముగిసిన రాష్ట్ర స్థాయి శ్రీపాద కప్ 2026 మెగా క్రికెట్ టోర్నమెంట్



వార్తా మెయిన్ పేజీలో



## కామారెడ్డి అభివృద్ధికి నా తుదిశ్వాస వరకు పాటుపడతా : షబ్బీర్ అలీ

ఇస్తామని హామీ ఇచ్చారని షబ్బీర్ అలీ వెల్లడించారు.ప్రస్తుత అభివృద్ధి పనుల వివరాలు ఇందిరా గాంధీ స్టేడియం: రూ. 9 కోట్లతో ఆధునీకరణ.వార్డుల అభివృద్ధి, పట్టణంలోని ప్రతి వార్డుకు రూ. 50 లక్షల చొప్పున మొత్తం రూ. 26 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల నిర్మాణం.15వ వార్డు: రూ. 1.35 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పనులు. ఆదివారం ప్రారంభం ఇచ్చామని అన్నారు.అభివృద్ధి చేసేవారికే పట్టం కట్టండి ఇక్కడ ప్రజలు మాజీ సీఎం కేసీఆర్‌ను ఓడించారు, ప్రస్తుత సీఎంను మూడో స్థానంలో నిలిపారు. కానీ అభివృద్ధి మాత్రం ఆగదు.శిలాఫలకాలు వేయనివ్వకపోయినా,అడ్డంకులు సృష్టించినా కామారెడ్డిని అభివృద్ధి చేసి తీరుతా అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసే వారికే ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.నిజామాబాద్ ఇన్‌ఛార్జ్ పదవిలో ఉన్నప్పటికీ, తన సొంత గడ్డ అయిన కామారెడ్డి అభివృద్ధి కోసం నిరంతరం తాపత్రయపడతానని షబ్బీర్ అలీ పునరుద్ఘాటించారు.



## మాఘమాస పండుగ వేళ బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి రెడ్డి

**ముస్తాబాద్ జనవరి 18( జనం సాక్షి)**

ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లె గ్రామంలో మాఘమాస పండుగను పురస్కరించుకుని బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, గ్రామ సర్పంచ్ మెంగని శ్రీనివాస్, ఉపసర్పంచ్ల ఫోరం మండల ఉపాధ్యక్షుడు పల్లె ఆనంద్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పండుగ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. పూజా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందుపట్ల చిన్న అంజిరెడ్డి, చందుపట్ల రాజిరెడ్డి, పప్పుల బద్రయ్య, గుండం యాదవ రెడ్డి, మేంగని రాజు, రాజు మేంగని, సందుపట్ల ఎల్లారెడ్డి, పల్లె దేవయ్య, మొర్రాయిపల్లె గ్రామ మాజీ రైతు బంధు అధ్యక్షుడు బోయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, రైతులు పాడిపంటలతో ఆనందంగా ఉండాలని వారు ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అతిథులకు స్వాగతం పలికి పండుగ విశేషాలను వివరించారు. గ్రామంలో ఐక్యత, భక్తిభావం మరింత బలపడేలా ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడతాయని స్థానికులు పేర్కొన్నారు.



## మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం ప్రగతి పథంలో నడుస్తుంది: షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 18 (జనం సాక్షి)**



మహిళా శక్తికి దర్పణం ఐకేపీ డైరీ ఆవిష్కరణలో షబ్బీర్ అలీ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం ప్రగతి పథంలో పయనిస్తుందని. ఇందుకు ఐకేపీ సంఘాల కృషి వెలకట్టలేనిదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కొనియాడారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలోని కళాభారతిలో ఏర్పాటు చేసిన ఐకేపీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ గతంలో మహిళలు కేవలం గడప దాటడానికే ఇబ్బంది పడేవారని, కానీ ఇందిరమ్మ స్ఫూర్తితో వచ్చిన ఐకేపీ ద్వారా నేడు మహిళలు స్వయం ఉపాధితో లక్షల రూపాయల టర్నోవర్ చేస్తున్నారని ఆయన గుర్తుచేశారు. మీరు కేవలం గృహిణులు కాదు, కుటుంబానికి వెన్నెముకగా నిలుస్తున్న ఆర్థిక యోధులు అని ఆయన ప్రశంసించారు.తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతానికి కట్టుబడి ఉందని, గతంలో ప్రకటించిన హామీల అమలుకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు.పావలా వడ్డీ రుణాలు, మార్కెటింగ్ సౌకర్యాల కల్పనలో మహిళలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు.ఐకేపీ సిబ్బంది గ్రామగ్రామాన తిరిగి మహిళలను సంఘటితం చేస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఈ డైరీ మరియు క్యాలెండర్ కేవలం తేదీల కోసం మాత్రమే కాకుండా, ఈ ఏడాదిలో ఐకేపీ సాధించబోయే విజయాలకు సూచికగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.కామారెడ్డి తన సొంత గడ్డని, ఇక్కడి ప్రజల కోసం, ముఖ్యంగా మహిళల సంక్షేమం కోసం ఎంతైనా కష్టపడతానని ఆయన ఉద్వేగంగా మాట్లాడారు. ఐకేపీ కార్యాలయాల భవన నిర్మాణాలు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## ఎడ్ల బండ్ల గిరి ప్రదర్శన వివిధ గ్రామాలలో

**ముస్తాబాద్ జనవరి 18( జనంసాక్షి)**

ముస్తాబాద్ మండలం వివిధ గ్రామాలలో ప్రత్యేకంగా ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు గ్రామాలలో దేవాలయం చుట్టూ తిరిగి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, బొమ్మెన ఆంజనేయులు, మెంగన శ్రీనివాస్, కరుణాకర్, వివిధ పార్టీల నాయకులు ప్రభుత్వ అధికారులు ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో మాఘమాస జాతరలో బందోబస్తు నిర్వహించారు.

## చిగురు రాములు జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగింపు

**ముస్తాబాద్ జనవరి 18 (జనం సాక్షి)**

ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో కీర్తిశేషులు చిగురు రాములు జ్ఞాపకార్థంగా వారి కుమారులైన చిగురు నరేష్ (బదనకల్ సర్పంచ్) మరియు చిగురు సురేష్ ల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ టోర్నమెంట్‌లో పరిసర గ్రామాల నుండి పలువురు యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోటీల్లో రెబల్ టీం విజేతగా నిలిచింది. విజేత రెబల్ టీంకు మొదటి బహుమతిగా రూ.7,654 నగదును చెక్కు ద్వారా అందజేశారు. అలాగే రెండో స్థానంలో నిలిచిన టీంకు రూ.3,456 బహుమతిని చెక్కు రూపంలో ప్రదానం చేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, కీర్తి శేషులు చిగురు రాములు గ్రామ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని, వారి జ్ఞాపకార్థం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, క్రీడాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.




## లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన డిఎస్పి నాగేంద్ర చారి

**ముస్తాబాద్ జనవరి 18 (జనంసాక్షి)**



ముస్తాబాద్ మండలం చిన్న చికోడు గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ స్వయంభూ వ్యక్త లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు, కళ్యాణం, రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవాలకు పూజారంభం చేయగా, విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు, పంచామృత అభిషేకం, నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం కల్పించడంతో పాటు,స్వామివారి కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించగా, సాయంత్రం 6 గంటలకు మహా అభిషేకం, రాత్రి 8 గంటలకు స్వామివారి నగర వీధి ప్రదర్శన చేశారు అలాగే గిరి ప్రదక్షిణ (బండ తిరుగుడు) కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఆస రంజిత్, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, డిఎస్పి నాగేంద్ర చారి, సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై సిహెచ్ గణేష్, సర్పంచులు మట్ట మట్ట వెంకటేశ్వర రెడ్డి, చిగురు నరేష్, బిఆర్ఎస్ నాయకులు బొంపల్లి సురేందర్ రావు, పడిగే ఆంజనేయులు,పల్లె ఆనంద్,రమేష్ తదితరులు వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన ప్రభుత్వ స్వామి జాతర పాల్గొన్న మాజీ జెడ్పీటిసి రాసేశ్వరరావు

**సదా శివనగర్ జనవరి 18( జనం సాక్షి)**

మండలం దగ్గి గ్రామ శివారులోని మాఘమావస్య సందర్భంగా ప్రభు స్వామి జాతరలో స్వామి కి ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పీటిసి పడిగేల రాజేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు పెద్ద ఎత్తున ప్రభు స్వామి జాతర జరుగుతుంది. జాతరలో వేలాదిమంది పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దగ్గి గ్రామ సర్పంచ్ మన్నెమ్మ సంజీవరెడ్డి ,మాజీ జెడ్పీటిసి, తోపాటు గాంధారి టిఆర్ఎస్ అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు ,బొప్పాజివా డి కిషన్ రావు తో పాటు పలువురు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసినఅన్నదాన కార్యక్రమంలో ప్రజలతో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# మాండవ్య నది తీరాన హనుమాన్ నామస్మరణ

○ఘనంగా శ్రీ వీరాంజనేయ స్వామి జాతర మహోత్సవం..

○హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**గంభీరావుపేట జనవరి 18 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండలంలోని భీముని మల్లారెడ్డిపేట గ్రామంలో మాండవ్య నది తీరాన కొలువై ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి జాతర మహోత్సవం భక్తుల సందడి మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ జాతర మహోత్సవానికి వివిధ రాజకీయ, పరిపాలనా, ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, మాజీ టేస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, హాజరైనారు వీరితోపాటు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అలాగే డి.ఎస్.పి నాగేంద్ర చారి, సెస్ డైరెక్టర్ నారాయణ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, బీసీ సంక్షేమ సంఘ అధికార ప్రతినిధి పర్స హన్మండ్లు, సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై అనిల్ కుమార్ లు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. గ్రామంలో భక్తి వాతావరణం వెల్లివిరిసింది. ఈ జాతర విజయవంతంగా నిర్వహించడంలో ఆలయ చైర్మ న్ జక్కు నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు విశేష కృషి చేశారు.



# స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి..

గోదావరిఖని, జనంసాక్షి: రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని తెలుగుదేశం పార్టీ ఆఫీసులో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం మనో చైతన్య మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సంగేపు రాజు ,పాలకుర్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుండబోయిన ఓదెలు యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ పెద్దపల్లి పార్లమెంటు అధ్యక్షులు వాజిద్ ,టిఎన్టియుసి సీనియర్ నాయకులు చిటికెల రాజలింగం,వడ్డేపల్లి నారాయణ ,పాఠశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరవ వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేస్తా ఈసుబ్!!



**సుల్తానాబాద్,జనవరి18(జనంసాక్షి) :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానమైన ఆరో వార్డులో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు మహమ్మద్ ఈసూఫ్ తెలిపారు.తాను గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహిస్తానని, ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. తనను గెలిపిస్తే ఆరవ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతానని ఈసుఫ్ తెలిపారు.



# ఆర్థిక అక్షరాస్యత,సైబర్ నేరాలపై అవగాహన..

## సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరన్న సర్పంచ్ కిషన్ రెడ్డి

**చిగురుమామిడి జనవరి18(జనంసాక్షి):** సైబర్ నేరాలపై ప్రజలు తప్పకుండా అవగాహన కలిగి ఉండాలని,అవగాహన లేకపోవడం వల్లే అదే తన మోసపోతున్నారని రామచ సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని రామంచ గ్రామంలో ఆర్బిఐ వీడ్స్ (వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ) వారు ఆదివారం ఆర్థిక అక్షరాస్యత సామాజిక భద్రత పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల క్లెయిమ్ చేయకుండా ఉన్న పొదుపు ఖాతాల గురించి వివరించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలైన పిఎంఎస్ బి వై,పిఎం జె జె బి వై యాప్ లను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.ఎవరు కూడా ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ల మోసాలకు గురి కావద్దని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930నంబర్ కి కాల్ చేయాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి,ఉపసర్పంచ్ గీట్ల తిరుపతి రెడ్డి,వార్డు మెంబర్లు,గ్రామ ప్రజలు, విడిసి కౌన్సిలర్లు సురేందర్, వినయ్,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# కేశవపట్నం సమ్మక్క-సారలమ్మ జాతర గోడపత్రిక ఆవిష్కరణ



**శంకరపట్నం జనవరి 18 జనంసాక్షి** శంకరపట్నం మండలం కేశవపట్నంలో ఈనెల 28న జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర గోడపత్రికను ఎల్ఎండీలోని ప్రజాభవన్‌లో ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. మూడు రోజులపాటు జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే నిర్వాహకులకు సూచించారు. భక్తులు అధిక సంఖ్యలో జాతరకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతర కార్యనిర్వహణ అధికారి మారుతీ రావు, జాతర కమిటీ చైర్మన్ గుర్రం స్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య, జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే విజయ రమణారావు,మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి,గోపగాని సారయ్య గౌడ



**సుల్తానాబాద్,జనవరి 18(జనంసాక్షి) :** కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామానికి చెందిన సల్వాల బాలకృష్ణ, రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం, కాల్వ శ్రీరాంపూర్ మండలం,ఉషన్న పల్లి గ్రామానికి చెందిన సూర్య రిపోర్టర్ బాలే శివప్రసాద్ గుండెపోటుతో మృతి చెందడంతో సుల్తానాబాద్ పోస్టుమార్టం గదిలో ఉన్న మృతదేహాలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ తో పాటు బిజెపి పార్టీ శ్రేణులు జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్ తదితరులు సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కూకట్ల నాగరాజు, కందునూరి కుమార్ ,కామణి రాజేంద్రప్రసాద్,లంక శంకర్ ,వేగోళం శ్రీనివాస్ గౌడ్, చింతల లింగారెడ్డి, న్యాయవాది గుడ్లవెంకటేష్, పల్లె సదానందం, పల్లె తిరుపతి, మియాపూర్ సర్పంచ్ మేకల పోషం తదితరులున్నారు.

# ఆశ్రమంలో ఎన్టిఆర్ వర్ధంతి వేడుకలు




**రామగుండం, జనం సాక్షి:** స్వర్గీయ ఎన్ టి ఆర్ 30వ వర్ధంతి వేడుకలను. రామగుండం పట్టణంలోని తబిత ఆశ్రమంలో ఎన్ టి ఆర్ అభిమాని మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మొదటగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆశ్రమంలోని పిల్లలకు పండ్లు పంపిణి చేసి. అనంతరం అయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మిర్జా ఇలియాజ్ భేగ్. బియ్యాల మహేందర్. రవితేజ. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్..



**గోదావరిఖని, జనంసాక్షి :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ గోదావరిఖని ఆధ్వర్యంలో న్యాయవాదుల కు స్నేహపూర్వకమైన క్రికెట్ మ్యాచ్ స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకట్ సచిన్ రెడ్డి హాజరై టాస్ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి మానసికంగా ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ మ్యాచ్ లో తోలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రంగు శ్రీనివాస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 177 రన్నులు చేయగా మహమ్మద్ ఉమర్ జట్టు 178 పరుగులు చేసి విజయం సాధించి ఈ మ్యాచ్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ నుచ్చు శ్రీనివాస్ ని వరించింది. క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి ఎరుకుల ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధ్యక్ష కార్యదర్శులు తౌటం సతీష్ , జనరల్ సెక్రెటరీ సిరిగ సంజయ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు చందాల శైలజ, పెట్టం శ్రీనివాస్, కిషన్ రావు, శీతకారి చంద్రశేఖర్, వరలక్ష్మి తదితర సీనియర్ జూనియర్ న్యాయవాదులు బ్లూ స్టార్ క్రికెట్ అసోసియేషన్ సీనియర్ క్రీడాకారుడు కిరణ్, మ్యాచ్ అంపైర్లుగా శేఖర్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్న ఏఎంసి చైర్మన్ తిరుపతి



**రుద్రంగి జనవరి 18 (జనంసాక్షి)**
ఉమ్మడి చందుర్తి రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ఆదివారం మాఘమాసం ను పురస్కరించుకొని కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి లో స్వయంభుగా వెలసిన శ్రీ సీతారామ స్వామి వారిని మాఘ మాసం కళ్యాణం జాతర సందర్భంగా దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మార్కెట్ చైర్మన్ ను ఆశీర్వదించారు.సర్పంచ్ లక్ష్మారెడ్డి ఆలయ కమిటీ మరియు ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా చేలకల తిరుపతి మాట్లాడుతూ... ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూర్మాచలం సత్యనారాయణ, ఆకుల గంగాధర్, పెద్ది రవి, గసికంటి అరుణ్ తదితరులు ఉన్నారు.

## లోక బాపురెడ్డి ని పరామర్శించిన రుద్రంగి బి.ఆర్.ఎస్ నాయకులు



**రుద్రంగి జనవరి 18 (జనంసాక్షి)**
రుద్రంగి మండల టిఆర్ఎస్ నాయకులు ఆదివారం తెలంగాణ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి తల్లి లోక నర్సవ్వ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారికి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, గంగం మహేష్, వార్డు సభ్యుడు ఉప్పులూటి గణేష్, చెప్పాలా గణేష్, దయ్యాల నారాయణ తదితరులు ఉన్నారు.



## తెలుగుజాతి గౌరవాన్ని చాటిన మహానేత ఎన్‌టీఆర్..!

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, (జనంసాక్షి) :**
తెలుగుజాతి గౌరవాన్ని చాటిన మహానేత స్వర్గీయ ఎన్‌టీ రామారావు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మంథని బొక్కలవాగుపై ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సినీ రంగంలో నటనకు కొత్త నిర్వచనం ఇచ్చిన ఎన్టీఆర్, రాజకీయాల్లో సామాన్యుడి స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికి తెలుగుప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప నాయకులు ఎన్‌టీఆర్ అని, ఆయన సేవలను మరిచిపోరని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ధూప దీప నైవేద్య పథకం పై చేస్తున్న దుష్ప్రచాన్ని అరికట్టండి



**కథలాపూర్, జనవరి 18(జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలోని కొందరు ధూప దీప నైవేద్య పథకం పై మరియు అర్చకులపై చేస్తున్న అసత్యపు ఆరోపణలు అరికట్టాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వోరుగంటి మాధవాచార్య జగిత్యాల జిల్లా అధ్యక్షులు కృష్ణమాచార్య పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొందరు పెద్దమనుషులుగా చెప్పుకుంటూ వారి ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తూ దేవాదాయ కార్యాలయం పెత్తనం చేయాలనుకుంటున్నారని నిరంతరం వారి పబ్బం గడుపుకోవడం కొరకు ధూప దీప నైవేద్య పథకం పై దుష్ప్రచారం చేయడం జరుగుతున్నదని ప్రభుత్వం వారి ఆరోపణలు నిగ్గుతెల్చాలని సోషల్ అడిట్ కు ఆదేశించడాన్ని ధూప దీప నైవేద్య సంఘం స్వాగతిస్తున్నదని తెలియజేశారు. కావాలనీ ధూప దీప నైవేద్య అర్చక సంఘం పై అధ్యక్ష కార్యవర్గం పై అసత్య ఆరోపణలు చేసే వారిపై సంఘం అంతే దురుసుగా ప్రవర్తిస్తుందని తెలియజేశారు. ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణ ప్రజలు పాలకులు బాగుండాలని ప్రభుత్వం ద్వారా అర్చక సంక్షేమం జరిగి అర్చక కుటుంబాలు బాగుండాలనే ఉద్దేశంతో కీ శే గంగు భానుమూర్తి ఆలోచనతో సంఘం ఆవిర్భవించిందని,తెలంగాణ ప్రజల క్షేమం కొరకు ధూప దీప నైవేద్య అర్చకుల సహకారంతో ప్రతి సంవత్సరం సంఘం ద్వారా యజ్ఞ యాగాది క్రతువులు నిర్వహిస్తామని లోకాః సమస్తా సుఖినో భవంతు అన్న వేదసూక్తిని ఆధారంగా చేసుకొని సంఘం ముందుకు వెళ్తుందని కరోనా సమయం లో కూడా తెలంగాణ ప్రజాక్షేమం కోరి ప్రభుత్వానికి అండగా సీఎం సహాయాధికి హితోధికంగా సహాయం చేసిన పెద్ద మనస్సు ధూప దీప నైవేద్య అర్చకులదని, గ్రామీణ ప్రాంతాలలో దేవాలయ వ్యవస్త ను కాపాడటం కొరకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని నేటి రేవంతరెడ్డి కాంగ్రెస్ సర్కార్ డిడిఎన్ అర్చకులకు ఉద్యోగ భద్రత వేతన పెంపుదల చేస్తుందనే విశ్వాసం అర్చకులకు ఉన్నదని, డిడిఎన్ అర్చకులు ప్రభుత్వానికి అనుకూలంగా సమాజంలో మంచిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నరని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సమాజం డిడియన్ అర్చకులకు సహకారంగా ఉండి గ్రామీణ ప్రాంతాల్లో అర్చక వ్యవస్థను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.



## హున్స గ్రామంలో ఘనంగా రక్తదాన శిబిరం

బోధన్, జనవరి 18 ( జనంసాక్షి ) :
నిజామాబాద్ జిల్లా సాలూర మండలంలోని హున్స గ్రామంలో 'జీవనదాన మహాకుంభ్' కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరంను నిర్వహించారు. జగద్గురు శ్రీమద్ రామానందాచార్య నరేంద్ర స్వామి మహారాజ్ శిష్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 నుంచి 120 మంది వరకు యువత, స్వచ్ఛంద సేవకులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. హున్స గ్రామ సర్పంచ్ మర్కల్ శివకుమార్ స్వయంగా రక్తదానం చేసి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, రామ్ గంగానగర్ సర్పంచ్ సాయినాథ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, మురిగె శంకర్, నాని, నిరీక్ష పాన్ కార్ రాజు, జిల్లా అధ్యక్షులు సాయినాథ్ కథలే, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుస్మిత బుచ్చల్వార్, మందర్న రాజు పటేల్, మాజీ జిల్లా అధ్యక్షులు జైరామ్ పటేల్ తదితరులు పాల్గొని రక్తదాతలను అభినందించారు. రక్తదానం ద్వారా తలసేమియా, క్యాన్సర్, కిడ్నీ వ్యాధిగ్రస్తుల ప్రాణాలను కాపాడవచ్చని నిర్వాహకులు ఈ సందర్భంగా వివరించారు. "మీరు జీవించండి ? ఇతరులను జీవింపజేయండి" అనే నినాదంతో నిర్వహించిన ఈ శిబిరం గ్రామంలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించిందని వారు తెలిపారు.



## పెంపుడు కుక్క ఆరోగ్యం కుదుటపడాలని.. నిలువెత్తు బంగారం సమర్పణ..

**గోదావరిఖని, జనంసాక్షి:**
పెంపుడు కుక్క ఆరోగ్యం కుదుటపడాలని మొక్కులు మొక్కిన ఓ వ్యక్తి ఆ కుక్క పేరిట నిలువెత్తు బంగారం (బంగారంలా భావించే బెల్లం) సమర్పించి సమ్మక్క సారక్క వన దేవతలకు మొక్కు తీర్చుకున్నాడు. ఈ విచిత్ర సంఘటన ఆదివారం పెద్దపల్లి పట్టణంలో జరిగింది. శ్రీమాతా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కాసర్ల రాజు అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న పెంపుడు కుక్క భైరవకు గత నెల సుస్తీ చేసింది. తీవ్ర అనారోగ్యంతో ఏమి తినకుండా అస్వస్థకు గురైంది. ఆ సమయంలో అతనికి ఏమి తోచక సమ్మక్క సారక్క దేవతలకు మొక్కుకున్నాడు కుక్క ఆరోగ్యం కుదుట పడితే జాతర సమయంలో నిలువెత్తు బంగారం సమర్పిస్తానని సమ్మక్క సారక్క దేవతలకు మొక్కులు మొక్కుకున్నాడు. మొక్కిన రెండు రోజులకే భైరవకు ఆరోగ్యం కుదుటపడింది. మొక్కు నెరవేరింది కాబట్టే కుక్కకు నిలువెత్తు బంగారం సమర్పించానని కాసర్ల రాజు తెలిపారు... ఈ కార్యక్రమంలో శ్రీ మాత డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎంఓ కోట మల్లేష్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, డైరెక్టర్లు, సభ్యులు బొడ్డు సుమన్ బొడ్డుపల్లి రవి, బండ రాజయ్య, కొమరిశెట్టి శ్రీనివాస్, ఓరుగంటి శ్రీధర్ సురేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పెగడాపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**బోధన్, జనవరి 18 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో ఆదివారం పెగడాపల్లి విలేజ్ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు శివాజీ రావు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్టార్ హాస్పిటల్ హైదరాబాద్ వైద్యుల సమక్షంలో గ్రామంలోని ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, పెగడాపల్లి విలేజ్ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు శివాజీ రావు స్పష్టం చేశారు. ఈ శిబిరంలో స్టార్ ఆసుపత్రి హైదరాబాద్ వారి గుండె వైద్య నిపుణులు శశికాంత్ గోడే, ప్రముఖ వైద్యులు శ్రీకాంత్ పెద్ది, సయ్యద్ ఉస్మాన్, ఇతర జనరల్ ఫిజీషియన్లు హాజరై ప్రజలను పరీక్షించడంతో పాటు ఉచితంగా మందులను సైతం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, ఉప సర్పంచ్ షబ్బీర్, భూలక్ష్మి క్యాంపు సర్పంచ్ బాల్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దొనకంటి లక్ష్మారెడ్డి, గ్రామ పెద్దలు వేణు, సాయిలు, భూమ్ రెడ్డి, గోపి, పోతరెడ్డి, కృష్ణారెడ్డి, మంద నాగరాజు, రామయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏలేటి మహిపాల్ రెడ్డి వర్ధంతి



**కమ్మరపల్లిజనవరి18 (జనంసాక్షి)**
మాజీ మంత్రి ఏలేటి మహిపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజున ఆర్మూర్ లోని మామిడి పల్లి చౌరస్తారో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ శాసన సభ్యురాలు అన్నపూర్ణమ్మ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్ రెడ్డి అనంతరం కమ్మరపల్లి మండలంలోని స్వగ్రామం చౌటుపల్లి గ్రామంలో కూడ ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన బడుగు బల హీన వర్గాలకు అండగా ఉన్న విషయాన్ని చేసిన ప్రజాసేవను గుర్తు చేసుకోనారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మల్లన్న గారి మోహన్ రెడ్డి జిల్లా కార్యదర్శి నర్సరెడ్డి ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్ బిజెపి మండలఅధ్యక్షులు బద్దం రమేష్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి సోమ నరేష్, ఉపాధ్యక్షులు సతీష్ పార్టీ నాయకులు అభిమానులు భారీ పాల్గొన్నారు.